ఓటు హక్కు అందరి బాధ్యత

ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేస్తున్న సీనియర్ సిటీజన్లు, దివ్యాంగులు

జగిత్యాల, ఏప్రిల్ 23: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్‌మోహన్ పేర్కొన్నారు. పట్టణంలోని జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సమావేశ హాల్‌లో మంగళవారం జగిత్యాల నియోజకవర్గంలోని సీనియర్ సిటీజన్లు, దివ్యాంగులకు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్లకు జిల్లా సంక్షేమాధికారి వాణిశ్రీ, జిల్లా అసిస్టెంట్ ఎన్నికల అధికారి మదన్ మోహన్ గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం అసిస్టెంట్ జిల్లా అధికారి మదన్ మోహన్ మాట్లాడుతూ, సమాజంలో ఓటు ప్రాధాన్యతను వివరించాల్సిన బాధ్యత సీనియర్ సిటీజన్లపై ఉందన్నారు. జిల్లా ఎన్నికల నోడల్ అధికారి చిత్రు, సీనియర్ సిటీజన్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, సీనియర్ సిటీజన్స్ ఫోరం నాయకులు విశ్వనాథం, జలజ, దివ్యాంగుల ఫోరం డివిజన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఫీల్డ్ అధికారి కొండయ్య, సూపరింటెండెంట్ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు సేవలందించడం అభినందనీయం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ దివాకర

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 23: కొండగట్టులో భక్తులకు టీఎన్జీవోస్, ట్రెస్సా నాయకుల ఆధ్వర్యంలో తాగు నీరు, పండ్లు పంపిణీ చేయడం అభినందనీయమని అదనపు కలెక్టర్ దివాకర కొనియాడారు. హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా కొండగట్టు గుట్ట కింద బస్టాండ్ సమీపంలో టీఎన్జీవోస్, ట్రెస్సా నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు శశిధర్, ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు ఎండీ వకీల్, టీఎన్జీవో నాయకులు మునీందర్‌రెడ్డి, కృష్ణచైతన్య, కృష్ణ, వరప్రసాద్, సాహిద్‌బాబు, రవీందర్, ఉమాపతి, మమత, రాములు, రాజేశం, మహమూద్, కుమారస్వామి, సంపత్, సుగుణాకర్, మధుకర్, మహేందర్, సునీత్, హరిప్రసాద్, సురేందర్, ప్రసాద్, ఖాజీం, రాజశ్రీ, మల్యాల, కొడిమ్యాల మండలాల ఉద్యోగులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

మల్యాల, ఏప్రిల్ 23: మండలంలోని రాజారాం గ్రామ శివారులో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్ (35) కుటుంబసభ్యులతో కలిసి జగిత్యాలలో నివాసం ఉంటున్నాడు. చికెన్ సెంటర్లకు హోల్‌సేల్‌గా కోళ్లు సప్లయ్ చేసే ట్రేడర్ల వద్ద పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చాడు. పని ఉందని కుటుంబ సభ్యులకు చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల, తెలిసిన వారి ఇండ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. మంగళవారం రాజారాం శివారులోని ఎస్సారెస్పీ కాలువ వద్ద ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు సమాచారం రావడంతో మల్యాల పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు ముస్కు మహిపాల్‌గా గుర్తించారు. మహిపాల్ భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మల్యాల: అంజన్న ఆలయ ఆవరణలో దీక్షాపరులు

మల్యాల: మోకాళ్లపై అంజన్న ఆలయానికి నడుచుకుంటూ వస్తున్న దీక్షాపరుడు

అంజన్న ఆలయం కాషాయమయం

- ఘనంగా హనుమాన్ చిన్న జయంతి వేడుకలు
- మాల విరమణ చేసిన దీక్షాపరులు
- హనుమాన్ నామ స్మరణతో మార్మోగిన కొండగట్టు

మల్యాల, ఏప్రిల్ 23: కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకొని మంగళవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం అర్ధరాత్రి వరకు సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రగా, వాహనాల్లో తరలివచ్చిన దీక్షాపరులు సోమవారం అర్ధరాత్రి నుంచి మొదలు మంగళవారం ఉదయం వరకు మాల విరమణ చేశారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, అదనపు ఎస్పీ వినోద్, డీఎస్పీ రఘుచందర్ బందోబస్తును పర్యవేక్షించారు. సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం సిబ్బందితో కలిసి భక్తులు ఇబ్బందులు పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఆలయం, పోలీస్ ఔట్ పోస్టులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మైక్ ద్వారా, ప్రత్యక్షంగా భక్తులకు సలహాలు, సూచనలు చేశారు. ధర్మదర్శనం, ప్రత్యేక దర్శనాలకు క్యూలైన్లు, మాల విరమణ, కేశఖండనం, ప్రసాద విక్రయాల కౌంటర్ల వద్ద సైతం బారికేడ్లు, క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చంద్రశేఖర్, ఉత్సవాల ప్రత్యేకాధికారి కృష్ణప్రసాద్, ఏఈవో వైరాగ్యం అంజయ్య, సూపరింటెండెంట్ సునీల్, చంద్రశేఖర్, శ్రీనివాసశర్మ, ఆలయ ఏఈఈ లక్ష్మణ్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఆలయ సిబ్బంది చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, ధర్మేందర్, శ్రీనివాసాచారి, లక్ష్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి పర్యవేక్షించారు. గుట్ట మీద పోలీస్ ఔట్ పోస్టు వద్ద, వాహనాల పూజా స్థలం, బొజ్జపోతన వద్ద

జగిత్యాల రూరల్: అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

మల్యాల పీహెచ్‌సీ సిబ్బంది మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలందించారు. ఆర్టీసీ వేములవాడ డిపో వారు రెండు మినీ బస్సులను నడిపించారు. కరీంనగర్‌కు చెందిన వరసిద్ధి వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో దీక్షాపరులు, భక్తులకు సోమవారం సాయంత్రం అల్పాహారం, మంగళవారం అన్నదానం చేశారు. పొన్నం సత్తయ్యగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ కరీంనగర్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.

అంజన్న సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్ పూజలు

అంజన్న ఆలయంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు పూజలు చేశారు. ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రాకార మండపంలో శేషవస్త్రంతో సత్కరించడంతో పాటు వేదమంత్రోచ్చరణల మధ్య ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయన ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖల అధికారులు, ఆలయ ఈవో చంద్రశేఖర్, ప్రత్యేకాధికారి కృష్ణప్రసాద్ భక్తులకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

జగిత్యాల రూరల్/సారంగాపూర్/మెట్పల్లి/ గొల్లపల్లి/ మారుతీనగర్/కోరుట్ల రూరల్/ ధర్మపురి/ మేడిపల్లి/ ఇబ్రహీంపట్నం/ మల్లాపూర్, ఏప్రిల్ 23: సారంగాపూర్, బీర్‌పూర్, మేడిపల్లి, బీమారం, ఇబ్రహీంపట్నం మండలంలోని, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి అనుబంధ శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని గుండు అభయాంజనేయ స్వామి ఆలయం, అంతర్గాంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రజాప్రతినిధులతో కలిసి పూజలు చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని కాశీబాగ్ హనుమాన్ ఆలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు చేశారు. మల్లాపూర్‌లోని హనుమాన్ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని కాశీబాగ్ ఆలయం వద్ద భక్తులకు లయన్స్ క్లబ్ సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు.

కోరుట్ల రూరల్: ఎమ్మెల్యే సంజయ్‌ని సన్మానిస్తున్న హనుమాన్ భక్తులు

మల్యాల: అంజన్న ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

అంజన్న ఆలయ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, పక్కన అదనపు ఎస్పీ వినోద్

నర్సన్న సన్నిధిలో దేవాదాయశాఖ కమిషనర్

దేవాదాయశాఖ కమిషనర్‌కు స్వామి వారి చిత్రపటం అందజేసి, సన్మానిస్తున్న ఆలయ ఈవో

ధర్మపురి, ఏప్రిల్ 23: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ప్రత్యేక పూజలు చేశారు. కమిషనర్‌కు ఆలయ పండితులు, అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్ శర్మ, ఉప ప్రధాన అర్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సినియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు తదితరులున్నారు.

సారంగాపూర్: గుడిసె దగ్ధమైన బాధితుడు లింగన్నతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

బాధిత కుటుంబాలకు పరామర్శ

సారంగాపూర్, ఏప్రిల్ 23: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సూద నారాయణ కుమారుడు వినయ్ ఇటీవల సౌదీలో గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం మృతదేహం ఇంటికి చేరింది. కాగా, బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, బీర్‌పూర్‌లోని నాయకపు గూడెంలో ఆదివారం రాత్రి బద్ధి లింగన్నకు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో కేడీసీసీబీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, ఎంపీటీసీ సృజనాసుశిన్, నాయకులు రవి, రాజేశం, రాజేందర్, సతీశ్, సుధాకర్, లక్ష్మణ్, రమేశ్, నరేందర్, శ్రీనివాస్, దిలీప్, అంజన్న, మనోహర్ పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 23: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన నక్క లక్ష్మారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, బోనగిరి నారాయణ, రాజిరెడ్డి, కొట్టల మల్లేశం, శ్రీనివాస్, సురేశ్, రంజిత్, రాజం తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మారుతీనగర్, ఏప్రిల్ 23: వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోధ్యాయుడు నరసింహమూర్తి సూచించారు. విద్యాసంవత్సరం చివరి రోజు కావడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం ప్రగతి పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా చావిడి వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి మాట్లాడుతూ, సెలవుల్లో నైపుణ్యం పెంపొందించే పాఠ్యాంశాలు చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు రాజేందర్ శర్మ, భూమేశ్వర్, శేషశయన, శ్రీధరస్వామి, నవీన్‌కుమార్, విజయ్, రాజేంద్రప్రసాద్, చక్రధరరావు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఆంగ్ల భాషా దినోత్సవం

పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గొల్లపల్లి, ఏప్రిల్ 23: గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ వేడుకలను నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నగేశ్, ఇంగ్లిష్ క్లబ్ కన్వీనర్ జీవీ రమణ, కో-కన్వీనర్లు రాకేశ్, ప్రవీణ్, ఉపాధ్యాయులు రాజేందర్, మురళీధర్, పున్నంచందర్, రవికుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయాలి

లారీలో ధాన్యం లోడ్ చేస్తున్న తీరును పరిశీలిస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మల్లేశం, విజయభారతి

మేడిపల్లి, ఏప్రిల్ 23: కొనుగోలు కేంద్రాల్లో సీరియల్ ప్రకారం వరి ధాన్యాన్ని తూకం వేయాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు మల్లేశం, విజయ భారతి నిర్వాహకులకు సూచించారు. మేడిపల్లి మండలం దమ్మన్నపేట, భీమారం మండలం గోవిందారం, మన్నెగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు పరిశీలించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీఎం గట్ల అశోక్, సీసీ రాజు, వీవోఏలు లాస్య, భార్గవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఫలితాల విడుదల

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 23 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఎంఏ, ఎంఎస్సీ, ఎంకాం మొదటి, మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో http://103.119.113.107:88, www.satavahana.ac.inలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు.

30 నుంచి ఫార్మసీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 23 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 30 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎం ఫార్మసీ మొదటి సెమిస్టర్, బీ ఫార్మసీ 4వ సెమిస్టర్ పరీక్షలు 30 నుంచి, బీ ఫార్మసీ 3, 4, 5 వ సెమిస్టర్ సప్లిమెంటరీ, రెగ్యులర్ పరీక్షలు మే 1 నుంచి ప్రారంభమవుతాయని ప్రకటనలో వివరించారు.

ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా..

- ప్రమాదశాత్తు కిందపడి ఒకరి మృతి
- హనుమాన్ చిన్న జయంత్యుత్సవాల్లో అపశ్రుతి

కొడిమ్యాల, ఏప్రిల్ 23: ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తూ కిందపడి ఒకరు మృతి చెందారు. ఈ ఘటన మంగళవారం కొండగట్టులో జరుగగా, హనుమాన్ చిన్న జయంత్యోత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ సౌందర్య తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా ఎన్జీతండాకు చెందిన అసవత్ లక్ష్మణ్ (55) కుటుంబ సభ్యులతో కలిసి హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చాడు. డబ్బుతిమ్మాయిపల్లి శివారులోని బొజ్జపోతన్న ఆలయం వద్ద పార్కింగ్ స్థలం నుంచి గుట్టపైకి ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి బస్సు ఎక్కుతుండగా, డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో లక్ష్మణ్ కిందపడిపోయాడు. రెండు కాళ్లపై బస్సు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని దవాఖానకు తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మణ్ కొడుకు మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ సౌందర్య చెప్పారు.

రైతు వేదికలో 'రైతు నేస్తం'

సారంగాపూర్, ఏప్రిల్ 23: మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. నేరుగా వరి విత్తే విధానం, మామిడి కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఏవో తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ సేవ చేసే స్థాయికి ఎదగాలి

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల, ఏప్రిల్ 23: విద్యార్థులు సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినపల్లి శ్రీధర్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సూర్య గ్లోబల్ స్కూల్‌లో 'సూర్య ఫైనింగ్ మూమెంట్స్ 2024' పేరిట కల్చరల్ మీట్ నిర్వహించారు. ఈ వేడుకలను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, మౌనికరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినపల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు గురువులు చూపిన దారిలో నడుస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జువ్వాడి మౌనిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి సత్కారం

మేడిపల్లి, ఏప్రిల్ 23: భీమారం మండలం మన్నెగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీషను మంగళవారం అలయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ సభ్యులు వడ్లకొండ లక్ష్మీపతి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి కోయల్‌కార్ అంకూష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

10 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

పెగడపల్లి, ఏప్రిల్ 23: మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో మంగళవారం వరకు 10 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు ఏపీఎం సమత ఒక ప్రకటనలో తెలిపారు. 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించడంతో పాటు రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, ఏప్రిల్ 23: చైత్ర పౌర్ణమిని పురస్కరించుకొని కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాల్లో కొండచుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో మంగళవారం చేపట్టారు. కొండగట్టు కింద ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ కార్యక్రమం దొంగలమర్రి, నాచుపల్లి క్రాస్‌రోడ్, డబ్బుతిమ్మయ్యపల్లి, రాంసాగర్, మద్దుట్ల, రామన్నపేట, నూకపల్లి, మల్యాల ఎక్స్‌రోడ్ మీదుగా కొనసాగి కొండగట్టుకు చేరుకుంది.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

వీణవంక/ ఇల్లందకుంట, ఏప్రిల్ 23: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మంగళవారం వీణవంక మండలంలోని వల్భాపూర్, వీణవంక, ఘన్ముక్ల, ఎలుబాక, చల్లూరు, అలాగే ఇల్లందకుంట మండలం మల్యాల, సిరిసేడు, ఇల్లందకుంటలోని పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, బూత్‌స్థాయి అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల్లో ఎలాంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సిరిసేడులోని చెక్ పోస్టులో రికార్డులను పరిశీలించారు.

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

- ఘనంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలు

కథలాపూర్: మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

కథలాపూర్, ఏప్రిల్ 23: మండల కేంద్రంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగంభూమయ్య, బీఆర్ఎస్ నాయకులు మామిడిపెల్లి రవి, బొడ్డు బాలు, దొప్పల జలేందర్, మేడిపల్లి సాయిరెడ్డి, ముస్కరి కిరణ్, వంగ రవీందర్, కిరణ్‌రావు, దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, ఏప్రిల్ 23 : మేడిపల్లి, భీమారంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, జీర్ణ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, ఎంపీటీసీలు ఆదె రాజన్న, అంకం వినోద, సాగర్, చెన్నమనేని రమ్య, అజిత్‌రావు, నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, పల్లి అర్జున్, మాజీ సర్పంచులు కాచర్ల సురేశ్, ఆదె లక్ష్మీరాజం, రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు రావు శ్రీనివాస్‌రావు, కట్కం భూమేశ్వర్, బన్నా రాజేందర్, ఎండీ గాజీపాషా తదితరులు పాల్గొన్నారు.

వి